



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025     8 పేజీలు

# దేవి నవరాత్రులు...

# భక్తి..శక్తి..సంస్కృతి సమ్మేళనం..



- తొమ్మిది రోజులు...అమ్మవారి తొమ్మిది రూపాలు
- భక్తికి, బలానికి ప్రతీక నవరాత్రులు
- అత్యంత పవిత్రంగా, వైభవంగా దేవి నవరాత్రులు
- ప్రజల్లో ఉప్పొంగే భక్తి భావన
- ఊరు వాడల్లో వైభవంగా నవరాత్రి వేడుకలు
- అమ్మవారి భక్తులు స్వీకరించే “భవాని దీక్ష” లు

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రంగా, వైభవంగా జరుపుకునే పండుగల్లో దేవి నవరాత్రులు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి విజయదశమి వరకు తొమ్మిది రోజులు, పది రాత్రులు జరిగే ఈ ఉత్సవం శక్తి ఆరాధనకు ప్రతీకగా భావించబడు తుంది.దేవి నవరాత్రులు మన సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి ప్రతీక. భక్తి, శక్తి, సౌభాగ్యం, జ్ఞానం సమ్మేళనంగా జరుపుకునే ఈ తొమ్మిది రోజుల పండుగ భక్తులకు కొత్త ఉత్సాహం, విశ్వాసాన్ని కలిగిస్తుంది. సమాజంలో శాంతి, సుభిక్షాలు నిండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఇంటా అమ్మవారి ఆరాధన ఘనంగా కొనసాగుతుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న దేవి నవరాత్రుల కోసం ఆలయాలు, సంఘాలు, మఠాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాయి.





## ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### - ధర్పల్లి సీ.హెచ్.సీ, తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోస%శీ% స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని(మిగతా 2లో)



## మహిళల అతి పెద్ద పండుగ బతుకమ్మ

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

2లో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




# దేవి నవరాత్రులు...
# భక్తి..శక్తి.. సంస్కృతి సమ్మేళనం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** పురాణాల్లో పేర్కొన్నట్లుగా రాక్షసరాజు మహిషాసురుడు భూలోకాన్ని, దేవలోకాన్ని జయించి దురాక్రమణలు ప్రారంభించాడు. ఆ సమయంలో దివ్య శక్తుల సమాహారంగా దుర్గాదేవి అవతరించి తొమ్మిది రోజులపాటు మహిషాసురునితో ఘోర యుద్ధం సాగించారు. పదవ రోజున మహిషాసురుణ్ని సంహరించి భూలోకానికి శాంతి, సుభిక్షాలను అందించారు. ఆ విజయోత్సవాన్ని ఈ రోజున మనం విజయదశమిగా జరుపుకుంటాం.

**- తొమ్మిది రోజుల ఆరాధన**

నవరాత్రులలో ప్రతి రోజు అమ్మవారి ఒక ప్రత్యేక రూపాన్ని ఆరాధిస్తారు.

1. శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం - భూమాత రూపం, స్థిరత్వానికి ప్రతీక
2. శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం - తపస్సు, జ్ఞానానికి ప్రతీక
3. శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం - ధైర్యం, పరాక్రమానికి ప్రతీక
4. శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) అవతారం - సృష్టి శక్తి ప్రసాదకురాలు
5. శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) అవతారం - తల్లితనానికి ప్రతీక
6. శ్రీ లలితాదేవి (కాత్యాయని) అవతారం - ధర్మ పరిరక్షకురాలు
7. శ్రీ మహా చండీ దేవి - (కాళరాత్రి) అవతారం - చెడును సంహరించే శక్తి
8. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) అవతారం- పవిత్రత, మంగళకరతకు ప్రతీక
9. శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) అవతారం - జ్ఞానం, సంపద, విజయప్రదాత




ఈ తొమ్మిది రూపాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, సౌఖ్యాన్ని, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తాయని విశ్వాసం. నవరాత్రుల ప్రారంభంలో భక్తులు గటస్థాపన (కలశ ప్రతిష్ఠ) చేస్తారు. రోజువారీగా దీపారాధన, స్తోత్రపఠనం, చండీహోమాలు, లలితా సహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. గృహాలలో బొమ్మల కొలువు, బతుకమ్మ పండుగలు, దండారాములు ప్రత్యేక ఆకర్షణలు. స్త్రీలు సాంప్రదాయ దుస్తులతో అమ్మవారిని ఆరాధించడం, చిన్నారులను కుమారికల పూజ చేయడం విశేషం. దేవాలయాలు, మఠాలు ఈ కాలంలో అఖండ దీపారాధనలతో, పుష్పాలతో కళకళలాడుతాయి. నవరాత్రులు కేవలం ఆధ్యాత్మిక ఉత్సవాలు మాత్రమే కాకుండా, సాంస్కృతిక పండుగలకు కూడా ప్రతీక. ఈ తొమ్మిది రోజులపాటు కళారంగం, నృత్యరంగం, సంగీతరంగం వేదికలపై అమ్మవారికి అంకితం చేసిన కార్యక్రమాలు జరుగుతాయి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు మొత్తం పండుగ వాతావంఇంతో కళకళలాడుతాయి.నవరాత్రుల ముగింపు రోజు విజయదశమి. ఈ రోజున విద్యారంభం, ఆయుధపూజ, వాహనపూజ, పుస్తకపూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ రోజు అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా గుర్తింపు పొందింది.

**- అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు**

ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఎంతో ప్రాముఖ్యమైనవి.వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ తరిస్తారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం భక్తులలో ఉంది. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ విశిష్ట భవానీ దీక్షను ఆచరిస్తారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
## - గౌరీమాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంక రించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధా న్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువ తులు, మహిళలు లయబద్ధంగా బతుక మ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలో సందడి వాతావరణం నెలకొం ది. కార్యాలయ పనివేళలు ముగిసినప్ప టికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్న త్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.







# మహిళల అతి పెద్ద పండుగ బతుకమ్మ
## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహిళా సోదరీమణులకు అతిపెద్ద పండుగ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్లో మహిళా,శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలతో కలిసి మహిళలతో బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక ప్రత్యేక అనుభూతి అని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు అన్ని పండుగలలో పెద్ద పండుగ అని, బతుకమ్మ పండుగ ఆడడానికి మహిళలు ఎంతో ఉత్సాహాన్ని చూపి ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. జిల్లాలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు ప్రతిరోజు కలెక్టరేట్లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, ఎక్సైజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, టీఎన్జీవో ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి
(మొదటి పేజి తరువాయి)

ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును పరిశీలించారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్ టి.శాంతకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలి
## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆసుపత్రులు, రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆస్పత్రులుగాని, రోగ నిర్ధారణ కేంద్రాలు గాని ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకొని మాత్రమే ఆసుపత్రి నడపాలని అన్నారు. అనుమతి లేని ఆసుపత్రులకు, రోగ నిర్ధారణ కేంద్రాలకు నోటసులు జారీ చేయాలని అనుమతి లేని ఆస్పత్రులు గాని రోగనిర్ధరణ న కేంద్రాలు గాని అడ్వర్టైజ్మెంట్ చేయకూడదని అన్నారు. అర్హత లేని వారు వైద్యం చేయరాదని అలా చేస్తే అలాంటి ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు విధిగా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ ను పరిశీలించాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి, జిల్లా ఉపవైద్యాధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైవే పై వాహనాల లక్ష్యంగా దారిదోపిడీలు చేస్తున్న దొంగలపై పిడి యాక్టు

## - నిజామాబాద్ జైలులో పీడి యాక్టు పత్రాలు అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నేరాలు దొంగతనాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులకు ఒక సంవత్సరం వరకు జైలులో ఉండేలా పీడి యాక్టు నమోదు చేసి కామారెడ్డి పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకున్నారు. మహారాష్ట్ర కర్ణాటక కు చెందిన అంతరాష్ట్ర దొంగలు నేరాలుదొంగతనాలు దారి దోపిడీలు చేస్తూ ప్రజలలో భయం భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమాజంలో శాంతిభద్రతలకు ఆటంకం కలుగజేస్తున్నారని ముగ్గురు రాష్ట్ర దొంగల ముఠా సభ్యులపై పీడీ యాక్టు ప్రయోగిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర పేర్కొన్నారు. జాతీయ రహదారులపై దారి దోపిడీలు చేశారన్నారు. పీడీ యాక్ట్ నమోదు కాపీలను దొంగల ముఠా సభ్యులకు నిజామాబాద్ సెంట్రల్ జైలులో కామారెడ్డి జిల్లా పోలీసులు అందజేశారు.




జాతీయ రహదారులపై కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో వాహనాలే లక్ష్యంగా గత కొద్దికాలంగా దారి దోపిడీలు అంతరాష్ట్ర దొంగల ముఠా చేస్తుంది. కర్ణాటక మహారాష్ట్ర లకు చెందిన దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి నిజామాబాద్ జైల్లో రిమాండ్ చేశారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా ఔరాద్ గ్రామానికి చెందిన కృష్ణ బాబు షిండే, మహారాష్ట్ర నాందేడ్ జిల్లా మంగ్యాల్ గ్రామానికి చెందిన నాందేవ్, నాందేడ్ జిల్లా వసూర్ గ్రామానికి చెందిన రాథోడ్ అజిత్ రమేష్ లు నిజామాబాద్ జిల్లా జైలులో ఉన్నారు. వీరిపై మహారాష్ట్ర, ఉద్గిర్ రూరల్, నీలంగా పోలీస్ స్టేషన్ లలో హత్య, హత్యాయత్నం కేసులు నమోదు అయ్యాయి. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జారీ చేసిన పీడి యాక్టు కాపీలను సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై ఆంజనేయులు నిజామాబాద్ జైల్లో ఉన్న దొంగల ముఠా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ సమాజంలో నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలగజేస్తున్నందున శాంతిని నెలకొల్పేందుకు పిడి యాక్టు నమోదు చేసి ఏడాది కాలంపాటు జైలులో ఉండేలా చట్టపరంగా చర్యలు తీసుకున్నామన్నారు. నేరాలకు పాల్పడితే పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు.

# మంజీర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండగ పూలని ప్రకృతిని పూజించి ఆరాధించే పండుగని, గొప్ప సంస్కృతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పేర్చి, పూజలు చేసి బతకమ్మ ఆట, పాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సురేష్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా లో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా దీక్ష తీసుకొనీ మాలధారణ చేసిన స్వాములు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత అయినటువంటి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా దుర్గామాత సెట్టింగ్ ఏర్పాటు చేసి ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరి బాపురెడ్డి, దాకూరి ప్రవీణ్ కుమార్, శివరాత్రి రామచంద్రం, శివరాత్రి లక్ష్మీనారాయణ, మోకాళ్ళ హనుమంత రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార సంఘం మహాజన సభ

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడ సహకార సంఘం ఆధ్వర్య ంలో గురువారం మహాజన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావే శానికి సంఘం అధ్యక్షుడు ఎర్వాల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆర్థిక లావాదేవీలను రైతు లకు పూర్తిగా వివరించారు. ఇప్పటి వరకు సంఘం లాభదాయక దిశ గా అడుగులు వేస్తూముందుకుసాగుతోం దని తెలిపారు.వర్షాకాలం నేపథ్యం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నా మని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి ధాన్యం సేకరణలో పారదర్శ కత పాటిస్తూ,రైతులు నష్టపో కుండా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే రైతులకు అవ సరమైన రుణ సదుపాయాలు, విత్తనాలు, ఎరువులు సమ యానికి అందేలా సంఘం కృషిచేస్తోందని వివరించారు.ఈ సందర్భంగా సంఘ డైరెక్టర్లు మాట్లాడు తూ,సహకార సంఘం ద్వారా అనేక మంది రైతులు లాభపడుతు న్నారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి దిశగా పలు పథకాలు చేపట్టన ున్నట్లుతెలిపా రు.రైతులు సంఘంపై నమ్మకం ఉంచి మరింతగా వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# నిజామాబాద్ లో భారీ వర్షాలు

**సూర్య మోపాల్**



నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని గురువారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సెప్టెంబర్ 30 వరకు కొనసాగే ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న అల్పాపీడనం రాగాల 12 గంటల్లో బలహీనపడనుంది. అయితే, రేపు పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరో అల్పాపీడనం ఏర్పడి శుక్రవారం నాటికీ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయు గుండం శనివారం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలను దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# కంజర గ్రామంలో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మోపాల్**

మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంజర గ్రామానికి చెందిన అంగలి రామ్మోహన్ రెడ్డి (45) వ్యక్తి గత కారణాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ నెల 22న జరిగిన ఈ ఘటనలో కూతురు గమనించి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చాకలి ఐలమ్మ 130 వ అధికారిక జయంతిని విజయవంతం చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈనెల 26న శుక్రవారం రోజు తెలంగాణ వీరనారి విప్ల మూర్తి చాకలి కామ్రేడ్ చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రజక సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమానికి విచ్చేస్తున్న కామారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తి గా తీసుకున్న అన్ని రాజకీయ పార్టీ నాయకులకు. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జిల్లాలో అన్ని మండలాలలో గ్రామ గ్రామాన అధికారులు అనధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రజక బిడ్డలు అందరికీ ఐలమ్మ జయంతి కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులకు చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా రజక సంఘ అధ్యక్షులు రాజయ్య పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల క్రితమే నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి దొరల గడీలపై భూమి కోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం తిరుగుబాటు చేసిన వీర వనిత నా జాతి లో జన్మించడం గర్వంగా విశ్వసిస్తున్నా అంటూ రాజయ్య కొనియాడారు కొనియాడారు . చాకలి ఎస్సీ సాధన సమితి కామారెడ్డి జిల్లా రజక సంఘం అధ్యక్షులు బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో రజకులు వస్తున్నారని పిలుపునిచ్చారు.

# ఉత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ సలహాదారుడికి ఆహ్వానం

**సూర్య- బిక్కనూర్**



బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా ఈనెల 27వ తేదీన పట్టణంలోని ఎస్ వి గార్డెన్ లో బతుకమ్మ ఉత్స వాలను నిర్వహించడం జరుగుతుందని, బతుకమ్మ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువా రం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి మహిళలకు బతుకమ్మ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్ ఉన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ బీసీ కాలనీలో కరెంట్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని టీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పిట్ల సత్యం, మాజీ ఎంపీటీసీ సుంకరి రాము, గ్రామ కమిటీ అధ్యక్షులు కమలేష్, సొసైటీ డైరెక్టర్ భోజన్న యాదవ్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ట్రాన్స్ కో అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాన్స్కో ఏడీకి సమస్యను పర్యవేక్షణ చేసి పరిష్కరించాలని తెలిపారు.

# దుర్గా మాత నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ మూడో తేదీన దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పట్టణ అఖిలపక్ష నాయకులు సూచించారు. గురువారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో మండప నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దసరా పండుగ రోజు నిర్వహించే రావణ దహనాన్ని ఘనంగా నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు తీర్మానిం చారు. చెరువులు నిండినందున నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ లు తునికి వేణు, నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, అఖిలపక్ష నాయకులు మహిపాల్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, అందె మహేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బోడ నరేష్,సరస్వతి ప్రభాకర్ బసవయ్య, ఉప్పరి సాయిలు దుర్గామాత మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలను అరెస్టు చేయడం సిగ్గుచేటు

**సూర్య బోధన్**

అంగన్వాడి టీచర్లను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని సిఐటియు డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. అధికారం వచ్చి 21 నెలలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇచ్చిన హామీలను ఏమాత్రం పరిష్కరించకుండా కాల యాపన చేయడం సరికాదని అన్నారు. అనేక సార్లు తమ సమస్యలను పరిష్కరించమని అధికారులకు మంత్రులకు విన్నవించుకున్నా ఉపయోగం లేని స్థితిలో తప్పనిసరి పరిస్థితుల్లో సిఐటియు ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విఫలం చేయడానికి అంగన్వాడీ



టీచర్లను అరెస్టులు చేస్తూ భయపెట్టడం సరికాదని అన్నారు. అరెస్టులుచేయడం ద్వారా ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు. ఈ విధానాన్ని మానుకొని వెంటనే ఇచ్చిన హామీలను పరిష్కరించాలని అన్నారు. రిట్యైర్మెంట్ అయినా అంగన్వాడీ టీచర్లు ఆయాలకు వారికి వచ్చే బెనిఫిట్స్‌ని 14 నెలలుగా ఇవ్వలేదని గుర్తు చేశారు. తమ బెనిఫిట్స్‌ని అందుకోకుండానే కొద్దిమంది చనిపోవడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు,పేద, ప్రజలు అన్ని రంగాల కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ కార్మికులకు, రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఎక్కువ రోజులు ఉండబోదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కార్మికులకు, ప్రజలకు, రైతులకు న్యాయం చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ను కోరారు. అరెస్టు అయిన వారిలో రేణుక, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి ఉన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని పండిత్ దీన్ దయాల్ జయంతిని భారతీయ జనత పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.గురువారం బీజేపీ పార్టీ కార్యాలంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ దేశ ప్రతిష్ట వ్యవస్తకోసం జనసంగ్ పార్టీ తీసుకొచ్చిన వ్యక్తి దీన్ దయాల్ అన్నారు.పేదవాడు అభివృద్ధి జరిగిన రోజే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వస్తుందని దేశానికి చాటి చెప్పిన రూపకర్త పండిత్ దీన్ దయాల్ అని పేర్కొన్నారు.ఆనాటి కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దేశ విభజనతో దేశంలో వచ్చిన పెను మార్పులను జనసంగ్ పార్టీ స్థాపనతో పోరాటలు చేసి ప్రజల్లో విద్య,ఆర్థిక చైతన్యం తీసుక వచ్చి దైర్యం నింపిన మహనీయుడు దీన్ దయాల్ అని కొనియాడారు.అనంతరం దీన్ దయాల్ జయంతి పురస్కరించుకొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రం లో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంధ్యాల ఉదయ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజరాం బాలయ్య,సీనియర్ నాయకులు శివన్న గారి నవీన్ కుమార్,పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్,బీజేపీ నాయకులు వడ్ల ఎల్లేశం,పార్టీ కార్యకర్తలు వున్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**సూర్య బాన్సువాడ రూరల్**



భారతీయ జనతా పార్టీ బాన్సు వాడ శాఖ ఆధ్వ ర్యంలో గురువా రం బిజెపి పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ జనసంగ్ వ్యవస్థాపకులు, అంత్యో దయ సిద్ధాంత రూపకర్త,భరత మాత ముద్దుబిడ్డ పండిత్ దీన్ దయాల్ దేశంలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు.చిట్టచివరి పేదవాడి అభివృద్ధి జరిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం సాధించబ డుతుందని ఆయన స్పష్టం చేశారనీఅన్నారు.ఆయన జనసంఘ స్థాపనతో ప్రజల్లో రాజకీయ చైత న్యం పెంపొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీపాలనలో జరిగిన దేశ విభజన, అన్యాయా లకు వ్యతిరేకంగా రైతు,విద్య,ఆర్థిక రంగాలలో చైతన్యం కలిగించిన మహానీయుడు పండిత్ దీన్దయాల్ ఉపా ధ్యాయని స్మరించు కోవడం గర్వకారణం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, ఉపాధ్యక్షులు అనిల్ ,రామ కృష్ణ,కార్యదర్శి వెంకట్, నాయకులు తోట శంకర్,సాయి రెడ్డి,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలు చెప్పారు. గురువారం మండలంలోని రామేశ్వర్ పల్లెలో పలువురి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శశి కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏలేటి బాపురెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్యామ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగర్తి చిన్న భూమ్ రెడ్డి,ధర్మస్వామి, గంగాధర్, కడారి శ్రీనివాస్ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయస్థాయికబడ్డీ పోటీలకుప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థి ఎంపిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాదులో జాతీయ స్థాయి పోటీలకు గాను జరిగిన ఎంపికలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన కామారెడ్డి విద్యార్థి నునావత్ రాహుల్( బి.ఏ తృతీయ సంవత్సరం) విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు గురువారం తెలిపారు. అక్టోబర్ నెల రెండో తారీకు నుండి కర్ణాటక రాష్ట్రం బెల్గాం లో జరిగే జాతీయస్థాయి పోటీలకు కళాశాల నుండి ప్రాతినిధ్యం వహిస్తారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన నునావత్ రాహుల్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక వికాసంతో పాటుగా ఉన్నత లక్ష్యాలను,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవటానికి క్రీడలు ఎంతగానో దోహతపడతాయని, కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించటం హర్షించదగ్గ విషయం అని అన్నాడు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య మోపాల్**



నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సు డికొట్టింది. ఈ ఘటనలో బస్సులో పది మందికి గాయలైనట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు.

## కార్యదర్శి బదిలీని నిలిపేయాలి

**సూర్య బోధన్**




బోధన్ మండలంలోని మినార్‌పల్లి సహకార సంఘం కార్యదర్శి కె.హన్మాండ్లు బదిలీని నిలిపేయాలని సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన మహాజన సభలో తీర్మానం చేశారు. ఆయన బదిలీ ఉత్తర్వులు నిలిపేసి యథాస్థానంలో కొనసాగించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా సభ్యులు, రైతులు మాట్లాడుతూ.. మినార్‌పల్లి సహకార సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్న హన్మాండ్లును బోధన్‌కు బదిలీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే పాలకవర్గ మండలి బదిలీ ఉత్తర్వులను రద్దు చేయాలని తీర్మానించిందన్నారు. మహాజన సభలోనూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.అలాగే, యాసంగిలో కొనుగోలు చేసిన ధాన్యం బోనస్ డబ్బులు విడుదల చేయాలని, రుణమాఫీ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని తీర్మానించారు. సమావేశంలో సహకార సంఘం ఛైర్మన్ మెట్ల రవీంద్ర బాబు, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్ రావు, డైరెక్టర్లు పామేశ్వర్ రావు, దేవయ్య, సుజాత, నారాయణ, సభ్యులు వసంత్ రావు, షాకిర్ పటేల్, సాయరెడ్డి, మన్సూర్ పటేల్, తారాచంద్, వెంకట్రావు, మోతీరాం, రమణ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి లో గల దసరా ఉత్సవాల సందర్భంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నః సందర్భంలో శతాబ్ది ఉత్సవాలను ౧2025 దసరా సంబరాల్లో భాగంగా ఘనంగా "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్"శతాబ్ది ఉత్సవాలు జరిగాయి, ఈ యొక్క ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మీసాల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశం కోసం సేవ చేయాలి, అవసరమైతే ప్రాణ త్యాగం చేయాలని ఉద్భవించారు. ముఖ్య వక్తగా హాజరైన హిందూర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఆర్ఎస్ఎస్ భావాలు కలిగి ఉండాలని ప్రతి పౌరుడు దేశభక్తితో దేశం కోసం దశ దిశ కలిగి హిందూ ధర కోసం పాటుపడాలని ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు తెలియజేశారు , అలాగే జిల్లా విభాగ్ బొడ్డు శంకర్, ఆర్ఎస్ఎస్ దేవునిపల్లి బస్తి విభాగ్ కుసుమ సిద్దరాములు మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి లో గల శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను గురువారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహిం చుకోవడం జరిగినది ,ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థినీలు పాల్గొని తమ యొక్క నృత్య ప్రదర్శనలతో అందరిని అలరింపజేశారు చేశారు , బతకమ్మ ఆటపాటలను పాడుకుంటూ చాలా సరదాగా గడిపారు ,ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయానికి ఒక ప్రతిక అని తెలంగాణ ప్రజలుబతుకమ్మ పండుగను చాల ప్రతిష్టాత్మకంగ నిర్వహించుకుంటారు అని బతుకమ్మ పండుగ ద్వార తెలంగాణ ప్రజలు ప్రపంచానికి ఒక మంచి ఆదర్శాన్ని చాటుతారు అని తెలియజేశారు, అదే విదంగా ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హన్మంత్ రావు వైస్ ప్రిన్సిపాల్ కొలిమి సురేష్ రెడ్డి , వెంకటేష్ , కోఆర్డినెట్ రవి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన 12 మంది

**సూర్య నవీపేట్**

పేకాట ఆడుతూ పట్టుబడిన 12 మందిని పోలీసులు బుధవారం రాత్రి అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. నాగేపూర్ గ్రామ శివారు రాత్రి సమయంలో నవీపేట్, ఫకీరాబాద్, రాంపూర్, యంచ ఫతేనగర్ గ్రామాలకు చెందిన 12 మందిని పట్టుకొని వారి వద్ద నుండి పేక ముక్కల తో పాటు 8430 రూపాయలు, 8 సెల్ ఫోన్లు, 6 బైక్ లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎక్కడైనా పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కడైనా పేకాట ఆడినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

# జాతీయస్థాయిలో సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ నాథ్ కు గుర్తింపు ..!

### - శాలువాతో సన్మానించి పూలబోకిన అందించిన - రాష్ట్ర బీజేపీ నేతలు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్..!

**సూర్య ఎల్లారెడ్డి,**

సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ నాథ్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినందుకు సీనియర్ బీజేపీ నేత టెలికామ్ బోర్డు మాజీ డైరెక్టర్ మర్రి బాలకిషన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శాలు వాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. జర్నలిస్టుల జాతీయ సంఘం అయిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా)ఉపాధ్యక్షులుగా, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీ జే ఏ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికయ్యారు. జాతీయ స్థాయిలో పదవి సాధించినందుకు, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించినందుకు రాజేందర్ నాథ్ ను ఎల్లారెడ్డి సెగ్మెంట్ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నేతలు శాలువాతో సత్కరించారు.గ్రామీణ స్థాయి పాత్రికేయునిగా వృత్తిలో చేరి 41ఏళ్లుగా పత్రిక రంగంలో స్టేట్



బ్యూరో గా పని చేయడం అభినందనీయం అన్నారు. బీజేపీ సినియర్ నేత, మాజీ ఎల్లారెడ్డి సర్పంచ్ బత్తిని దేవేందర్ మాట్లాడుతూ...జర్నలిస్ట్ గా వృత్తిలో రాణిస్తు. సామాజిక సమస్యలను పత్రిక ద్వారా బహిర్గతం చేసి ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యేలా చేసారన్నారు. గురుకుల పాఠశాలలో హెూమో సెక్స్ కుంభకోణం బయట పెట్టారని అప్పట్లో అతని పై దాడి ప్రయత్నం జరిగిందన్నారు. వెంకటాపురం అగ్రహారం లోని భూములను కుంభాకోణాన్ని బయటకు తీసారని, నిజాంసాగర్ ప్రాజెక్టు పై ప్రభుత్వం కదిలించేలా వార్తలు రాసి భారీ నిధులు మంజూరు అయ్యేలా చేసారన్నారు. అవినీతికి దూరంగా ఉంటు. వృత్తిలో రాణించిన ఆయన్ను అభినందించారు. అనంతరం మండల బీజేపీ పట్టణ మండల అధ్యక్షులు , ఆగల్ దివిటీ రాజేష్ ,నర్సింలు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా వున్నా సమయంలో ఆనాడు నక్సలైట్లు పోలీస్ కానిస్టేబుల్, అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేస్తే, ఒక జర్నలిస్ట్ గా రాజేందర్ నాథ్ ప్రభు త్వానికి, నక్సలైట్లకు మధ్య - మధ్యవర్తిత్వం చేసిన ప్రెస్ టీంలో సభ్యునిగా వెళ్లి కిడ్నాప్ అయిన వారు క్షేమంగా రావడానికి కృషి చేసి, ఆనాడు ఉన్నాతధికారులనుండి ప్రశాంస పత్రాన్ని అందుకున్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్ర మంలో .ప్రధాన కార్యదర్శి పద్మ శ్రీను, మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ గుప్త అల్లం పండరి, కోశాధికారి గజనన్ పాల్గొనారు.

## సుదర్శన నారసింహ హెూమం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న చుక్కాపూర్ లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో, స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భం గా గురువారం సుదర్శన నారసింహ హెూమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజ లు, హెూమ కార్యక్రమాలు నిర్వహిం చగా, ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభురాంచంద్రం పాల్గొ న్నారు. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల నుండి అనేకమంది భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు అందుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు

## నిజాంసాగర్10 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు 10 వరద గేట్ల ద్వారా 69 వేల 322 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ గురు వారం సాయంత్రం తెలిపారు. ప్రాజెక్టు ఎగువ భాగంలో నుండి ప్రాజెక్టు లోకి 70 వేల 572 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వచ్చి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన కాలువ ద్వారా 1250 క్యూసెక్కుల నీటి విడు దల కొనసాగుతుందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1401.76 అడుగులు, టీఎంసీలలో 17.80 టిఎంసిలకు గాను 13.39 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నట్లు ఆయన తెలిపారు.ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు మంజీరా నీటిలోకి వెళ్ళవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరిగితే ఏ క్షణంలోనైనా మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు.

## 27 న అచ్చంపేట్ సొసైటీ మహాజనసభ

**సూర్య నిజాంసాగర్**

ఈనెల 27న అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ నిర్వహించనున్నట్లు సహకార సంఘం కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ గురు వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశం సహకార సంఘం ఆవరణలో శనివారం ఉదయం11:10 నిమిషాలకు సహకార సంఘం అధ్యక్షులు కయ్యం నరసింహారెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ మహాజనసభ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులందరూ సకాలంలో హాజరై సమావేశంలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

## 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**సూర్య కామారెడ్డి టౌన్**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున అన్నపూర్ణాదేవి పుష్పాంద అవతారం గా దర్శనమిచ్చారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేయడం అదేవిధంగా హెూమాలు , యజ్ఞలు మరియు అన్ని మండపాలలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పలు విధాలుగా వారిని కొలవడం జరిగింది ,భక్తులు ఆటపాటలతో భజనలతో యువకులు ఆటపాటలతో కోలాటాలతో చూడముచ్చటగా ప్రతి గల్లి గల్లి లో ముఖ్య కూడాలలో, చాలా ప్రత్యేకంగా ప్రత్యేకంగా స్వామి వివేకానంద సమైక్య ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తూ భవాని మాల స్వాములు, భక్తులు, సమైక్య సభ్యులు అందరూ కలిసి అర్చకులు అయినటువంటి మచ్చేంద్ర పంతులు గారి ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా కొలుస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కేంద్రనికి చెందిన ప్రహ్లాద్ గౌడ్ కు 43 వేల 500 రూపా యల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదా రుడు సీఎం రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ రాజు,మల్లేష్ గౌడ్,రామాగౌడ్, జాఫర్,లక్ష్మీనారాయణ,మల్లయ్య,ఆరిఫ్,శ్రీను,భూమన్న,మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య బాన్సువాడరూరల్.**



బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహి ళలు, యువతులు,స్థానిక నాయకులు పాల్గొని రంగు రంగులపూలతో బత కమ్మను అలంకరించి సంప్రదాయ ఆట పాటల తోఉత్సాహంగాసంబరాలు జరుపుకున్నారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సత్యవతీ రాథోడ్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుక మ్మతో ముడిపడి ఉన్నాయి. కేసీఆర్ పాలనలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం లభించింది ప్రతి ఇంటికీ బతకమ్మ చీరలు పంపిణీ చేయడం ద్వారా మహిళ లకు గౌరవం కల్పించేవార న్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో ఆ సంప్రదాయాలు నిలిచిపోతున్నాయి అని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నాయకులు జుబేర్, నార్ల రత్నకుమార్, అంజిరెడ్డి తదితరులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగ ఘనతను చాటారు.

## ఫార్మసిస్ట్ కు ఘనంగా సన్మానం

**సూర్య రెంజల్**



ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఫార్మసిస్ట్ అయినటువంటి డాక్టర్ కృష్ణను గ్రామస్తులు ఘనంగా సన్మాని ంచారు. గురువారం గ్రామస్తులు అంద రూ కలిసి గ్రామంలో ఉన్నటు వంటి ఫార్మసిస్ట్ కృష్ణ గత కొన్ని సంవత్సరాలు ఉద్యోగరీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసి రిటర్మెంట్ పొందారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంలో, రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఫార్మసిస్టులపై ముఖ్య ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయం ప్రకారం మహిళలు వస్త్రాల అలంకరణతో, తీరక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి కార్యాలయ ఆవరణలో పాటలు పాడు తూ ఆనందంగా సంబరాలు జరిపారు. ఈ వేడుకలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీఓ రఘురాం స్వయంగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉద్యోగులు కలసి పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుక అందరినీ ఆకట్టుకుంది.

## టి జి ఎస్ ఆర్ టి సి డిపో మేనేజర్ గా దినేష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నూతనంగా కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ గా నియామకమైన దినేష్ గురువారం కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి ప్రయాణికులను గమ్యానికి చేర్చేలా ప్రణాళిక బద్ధంగా బస్సులను నడిపించాలని, విద్యార్థులకు, మహిళలకు, ఇతర సాధారణ ప్రయాణికుల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలనిజిల్లా కలెక్టర్ ఆర్టిసి నూతన డిఎం కు సూచించారు

## నూతనంగా ఎన్నికైన ఎం వై ఎఫ్ మండల అధ్యక్షుడికి సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఎం వై ఎఫ్, ఎమ్మెల్యే (మదన్ మోహన్ యూత్ ఫోర్స్ ) మండల అధ్యక్షుడిగా తలరి సంతోష్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయనను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు షాయద్ పాషా,చినూర్ గ్రామ అధ్యక్షులు గంపల వెంకయ్య, నాయకులు, సాయ గౌడ్, కలీం, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతికి ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

నేడు జరగనున్న చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలకు శివ గౌరీ రజక యూత్ సభ్యుల తరపున వివిధ పార్టీ నాయకులకు, 18 కులాల పెద్ద మనుషులకు, వేల్పూర్ తాహ సిల్దార్, వేల్పూర్ ఎస్సై ,ఎంపీడీవో, గ్రామపంచాయతీ సెక్రటరీ,లకు ఆహ్వానం పలుకుతున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. నేడు 9 గంటల 30 నిమిషాలకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ప్రజల్లో రహదారులపై సురక్షిత ప్రయాణం గురించి అవగాహన చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రహదారి ప్రమాదాలను నివారించి జిల్లాలో ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారుల భద్రతా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని ప్రజల్లో రహదారుల పై సురక్షిత ప్రయాణం గురించి పై అవగాహన పెంపొందించాలని, అవసరమైన ప్రాంతాలలో సూచన బోర్డులను తప్పక ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని 44వ జాతీయ రహదారిపై అత్యధికంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అధిక స్పీడ్ తో ప్రయాణించడం మూలంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఈమధ్య జాతీయ రహదారి 44 పై ఏర్పాటు చేసిన స్పీడ్ గన్ ల ఏర్పాటు సత్ఫలితాలను ఇస్తుందని, దానితోపాటు పోలీస్ శాఖ వారి సహకారంతో జిల్లా వ్యాప్తంగా తీసుకున్న చర్యల మూలంగా గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 25 % రహదారి ప్రమాద మరణాలు తగ్గాయని తెలిపారు. జిల్లాలో అధిక వర్షాల వలన దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించిందని ఆ నిధులను సద్వినియోగం చేసి రహదారులకు మరమ్మత్తులు చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ స్పీడ్ గన్ ఏర్పాటుతో వాహనాల వేగనియంత్రణ ప్రమాదాలు తగ్గాయని అన్నారు. జాతీయ రహదారి 44 మరియు జాతీయ రహదారి 765 లపై అటవీ ప్రాంతాల వద్ద వన్య ప్రాణులు వాహన ప్రమాదానికి గురికాకుండా అండర్ పాస్ లు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ అండ్ బి ఇఇ మోహన్, ఎక్సైజ్ సూపర్ హిట్ ఇండెంట్ హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి, నేషన్ హైవే అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**సూర్య రెంజల్**



ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ డిమాండ్ చేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత 30 రోజుల క్రిందట కురిసినటువంటి వర్షాలకు మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి నీలా, కందకుర్తి, పేపర్ మిల్, బోర్గాం, తాడిబిలోలి గ్రామాలలో భారీ ఎత్తున సోయ వరి పంటలు నీట మునిగిపోయిన వాటికి ఇప్పటివరకు నష్టపరిహారం అందించక కాలయాపన చేయటం ఇంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేసి నివేదికను అందించిన రైతులకు నష్టపరిహారం అందించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరున కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం సిగ్గుచేటు, ఇప్పటికైనా నిరుపేద అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మేక సంతోష్, జనరల్ సెక్రెటరీ ఈర్ల రాజు, గాండ్ల ప్రసాద్, నాగరాజు,రమేష్ లక్ష్మోజి రూపేష్, మురళి, మరియు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### -మున్సిపల్ కమిషనర్ మహేష్

### ఘనంగా ఏక్ దిన్ ఏక్ గంట ఎక్ సాత్ కార్యక్రమం

**సూర్యఎల్లారెడ్డి**




పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం లో భాగంగా గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రామాలయం వద్ద కార్యక్రమం నిర్వహించి ఆలయం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శ్రమాధానం చేసి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టను అభివృద్ధి పరిశుభ్రత పచ్చదనం లాస్ట్ కి రహిత పట్టణం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, వార్డు అధికారులు జ్యోతి, అంజయ్య, సూర్య వర్ధన్, సుజాత సుజాత,ఆరోగ్య సిబ్బంది మెప్మా ఆర్ పి లు కిరణ్, సోనీ, స్వర్ణలత, భవాని పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేట్ ఎంవైఎఫ్ మండల అధ్యక్షుడిగా తలరీ సంతోష్

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ఎం వై ఎఫ్ (మదన్ మోహన్ యూత్ ఫోర్స్ ) నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడిగా తలారి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించినట్లు ఎల్లారెడ్డి ఎం వై ఎఫ్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, యూత్ ఫోర్స్ కమిటీలను అన్ని గ్రామాలలో బలోపేతం చేయాలన్నారు.నాగిరెడ్డిపేట మండలంలో ఎం వై ఎఫ్ కమిటీలు లేని గ్రామాలలో నూతన యూత్ కమిటీ చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆశయాలను, ప్రజాసేవ సిద్ధాంతాన్ని ప్రోత్సహించాలని యువత బాగా సౌమ్యాన్ని సమీకరించాలి కమ్యూనిటీ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, మండల కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,షాహిద్ పాష,మధు,మురళి గౌడ్,సాయ గౌడ్,చినుర్ గ్రామ అధ్యక్షులు గంపల వెంకయ్య, కలీం, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు. జనరల్ మెడిసెన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావని ఆరోగ్య సమస్యలతో ఉన్న 70 మందికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్, పర్యవేక్షులు ఫరీదా,చంద్రకళ, యాదగిరి,డిఇఓ గీత,ల్యాబ్ టెక్నీషియన్ సుభాష్, ఆరోగ్య సిబ్బంది భాగ్య,కవిత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి వృధా అరికట్టలేరా

**సూర్య- నవీపేట్**



నీటి వృధాను అరికట్టలేరా అంటూ పలువురు కాలనీవాసులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. నీరు యదేచ్చ గా వృధా అవుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే. మండల కేంద్రంలో గల ఆర్యవైశ్య సంఘం ముందు బోరు నీరు గత వారం రోజుల నుంచి వృధాగా పోతుంది. సరైన రీతిలో మరమ్మత్తులు నిర్వహించకపోవడం వల్లే వృధాగా పోతుందని కాలనీవాసులు తెలిపినారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీరు వృధా పోకుండా తగిన మరమ్మత్తులు నిర్వహించాలని కోరుతున్నారు.

## ఆయుష్ విభాగం ఫార్మసిస్ట ల సేవలు మరువలేనివి

### - డాక్టర్ జె గంగాదాస్

**సూర్య ఇందూర్**



ప్రపంచ ఫార్మ సిస్ట్ డే ఈ రోజు ప్రపంచ ఫార్మ సి స్ట డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఆయుష్ విభాగం లో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా లోని ఫార్మ సి స్ట లకు జిల్లా ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ జె గంగా దాస్, డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయుష్ విభాగం ఫార్మ సి స్ట లకు ఘనముగా సన్మానించి నట్లు జిల్లా ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ జె గంగా దాస్ తెలిపారు.. ఆయుష్ విభాగం ఫార్మ సి స్ట ల సేవలు మరుమలేనివని అందరూ కలిసి కృషి చేస్తే ఆయుష్ వైద్యం పట్ల ప్రజలకు అవగాహన వస్తుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యావానంది పురు షో తం మాట్లాడుతూ ఉన్నత అధికారుల సహాయం తో మేము ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం ఫార్మ సి స్ట లు వర లక్ష్మి,ఉమా ప్రసాద్, జయరాజ్, దనలక్ష్మి, రమణ, నీరజ. రామనారని, రేఖ, పారామెడికల్ సిబ్బంది రమేష్, లవన్ పాల్గొన్నారు..

## అరెస్టులతో అంగన్వాడీల ఉద్యమాలు ఆపలేరు

**సూర్యలింగంపేట్**



అరెస్టులతో అంగన్వాడీల ఉద్యమాలు ఆపలేరని అంగన్వాడీ టీచర్ల మండల నాయకురాలు హసీనా బేగం ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.లింగంపేట్ మండలంలోని అంగన్వాడీ టీచర్లను గురువారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సమస్యలు ప్రభుత్వానికి విన్నవించేందుకు హైదరాబాద్ సెక్రటేరియట్ కు వెళుతున్న మమ్మల్ని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం సరైనదికాద న్నారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని విపక్షంలో రాబోయే రోజుల్లో మెరుపు సమ్మె చేపడతామని పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా దీన్ దయాల్ జయంతి

**- గొప్ప మానవతావాది సిద్ధాంత కర్త దీనదయాల్**

**- బిజెపి రాష్ట్ర నాయకుడు మర్రి బాలకిషన్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్, ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రధాత పండిట్ దీనదయాల్ అని అన్నారు. ఎల్లారెడ్డి బీజేపీ కార్యాలయంలో గురువారం దీనదయాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమగ్ర మానవతా వాద సిద్ధాంత ప్రతిపాదకులు, భారతీయ జనసంఘ్ పార్టీ నాయకుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు నర్సింలు, ఆగల్ దివిటీ రాజేష్, పద్మ శ్రీను, బత్తిని దేవేందర్, ఎస్ ఎన్ రెడ్డి, కాశీనాథ్, అల్లం పండరి, గజనాన్ పాల్గొన్నారు.

## గోదావరి వరద.. స్తంభించిన రాకపోకలు

**సూర్య- నవీపేట్**



ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది మరోసారి పోటెత్తింది. ఫలితంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాం తాలైన యంచ, అల్జాపూర్. నందిగాం, బినోల గ్రామాలతో పాటు బినోల నుండి గోదావరి నదికి వెళ్లే రహదారి పూర్తిగా నీట మునగడంతో రాకపోకలు స్తంభించాయి. పంట పొలాలలో పెద్ద ఎత్తున వరద నీరు నిలిచిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలకు తోడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావంతో సుమారు 15 వందల ఎకరాలలో పంట నీట ముని గింది. వరద ప్రభావం పెరిగే పరిస్థితులు ఉండడంతో పంట చేతికి వస్తుందా లేదా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి
- ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఎకరానికి 30000 నష్టపోతున్నారు
- ప్రభుత్వమే మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చి క్వింటలకు 2800 ఇచ్చి మక్కలు కొనాలి.

-మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పడుతున్నటువంటి కష్టాలను తీర్చేటటువంటి బాధ్యత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు రాష్ట్రవ్యాప్తంగా మరియు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో మొక్కజొన్న పంటచేతికొచ్చింది అని.దాదాపు 60 శాతం పంట కోయడం జరిగింది అన్నారు రైతులు కష్టపడి పండించినటువంటి ఈ మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు 1800 లకు కూడా కొనడం లేదని రైతు బాధ ముఖ్యమంత్రి కి పట్టదా అని ఎద్దవా చేశారు ప్రైవేటవ్యాపారులు 2000 లకు మొదట కొని తర్వాత తగ్గిస్తూ ఇప్పుడు 1800 కూడా కొనడం లేదు దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రవేట్ వ్యాపారులు ధర ఇంకా తగ్గించి 1600 లకు కొనే పరిస్థితి వస్తుందివర్షాలు పడుతున్నందున చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక తడిచిపోయే ప్రమాదం ఉండటంతో రైతులు పంటను దిక్కులేక దళారులకు అమ్మే పరిస్థితి వచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారు రైతులను మోసం చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలిప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం చేయడం వల్ల ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర పంటను కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారుకాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చినారూ ప్రైవేట్ వ్యాపారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి ప్రస్తుతం 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్న పంటను మెరుగైన మద్దతు ధర 400 కలిపి 2800 కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నఅని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2800 లకు మక్క పంట కొనాలి.కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల ప్రస్తుతం ప్రవేట్6 వ్యాపారులు ఇస్తున్న ధరతో రైతు ఎకరానికి 1000 రూపాయలు నష్టపోతున్నాడు ప్రతి ఎకరానికి 30 క్వింటాల పంట వచ్చిన ఎకరానికి 30 వేల రూపాయలు మక్క పండించే రైతు నష్టపోతున్నాడు.

ఈ ప్రభుత్వం యొక్క అలసత్వం వల్ల ఈ ప్రభుత్వం కు రైతులు అంటే లెక్కలేని తనం వళ్ళ ఇవాళ మక్క పండించే రైతులు ఇబ్బంది పడుతున్నారువర్షాలు పడుతున్నందున పంట తడిచిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు దిక్కులేక ప్రవేట్ వ్యాపరులకు అమ్ముకుంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి పంట వెంటనే కొనుగోలు చేయాలనీ రేవంత్ రెడ్డి ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని డిమాండ్ చేస్తున్న అని తెలిపారు. 2400 మద్ధతు ధరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 400 కలిపి 2800 లకు పంటను కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నగతంలో కేసీఆర్ గారు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారు .కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులను కూడదీసి BRS పార్టీ పక్షాన ప్రభుత్వం పై పోరాడాల్సి వస్తది సొయాపంట కడా చేతికోస్తుంది.. ప్రభుత్వం ఇప్పటినుండే పంట కొనుగోలు చేయడానికి ప్రణాళిక లు చేసుకోవాలిప్రభుత్వం కుడా జిల్లా కలెక్టర్ లకు వ్యవసాయ అధికారులకు సూచనలు చేయాలి.మొక్కజొన్న పంట కొనుగోలు కు ఏర్పడిన పరిస్థితులు సొయా పంట కు రాకుండా ప్రభుత్వం ముందే జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైడీ నాగదర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు గంగారెడ్డి సుంకరి రాము, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## మద్యం దుకాణాలరిజర్వేషన్ల డ్రాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ నూతన మద్యం పాలసీ 25-27లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 05 ఎస్సీ సామాజిక వర్గానికి, 02 ఎస్టీ సామజిక వర్గానికి మరియు 07 బిసి గౌడ కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి సతీష్ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ పీహెచ్సీలో మహిళలకు వైద్య పరీక్షలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్లో భాగంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గైనకాలజిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్. సురేఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు సంబంధించిన వివిధ సమస్యలకు చికిత్సలు, పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పట్టణంలోని R,&B గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) 59 చెక్కులను దాదాపు 28 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు నిరంతరంగ అందిస్తాం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అన్నారు.

## ప్రయాణికులకు ముప్పుగా వీధి కుక్కలు

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో కుక్కలు గుంపుగా తిరుగుతూ గురువారం కనిపించాయి. నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఉండాల్సిన ఆర్టీసీ బస్టాండ్ లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రయాణికులకు ముప్పుగా మారాయి. వీటి కారణంగా పగలు, రాత్రి తేడా లేకుండా ప్రయాణికులు బస్టాండులోకి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడ తమపై దాడి చేస్తాయో అని వనికి పోతున్నారు. బస్టాండ్, తహసిల్దార్ కార్యాలయం, మహిళా సమైక్య కార్యాలయల పరిసరాలలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రయాణికులను, కార్యాలయాలకు వెళ్లే ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని తిరగాల్సి వస్తుందని, మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కలను నివారించి వాటి భారీ నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## జిల్లాలో రాగల రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

-జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ధన, ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గురువారం సాయంత్రం అత్యవసరంగా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్లో ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల వలన కలిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాస్థాయి నుడి గ్రామస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేసి ధన, ప్రాణ నష్టం కలగకుండా చూడాలని అన్నారు. ఈమధ్య భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దు, చేపలు పట్టడానికి నీటివనరుల వద్దకు వెళ్ళవద్దు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలకు దూరంగా ఉండాలి, లో లెవెల్ బ్రిడ్జిలు, వంతెనల పై నుండి ప్రయాణాలు చేయరాదు, విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదు అని ప్రజలకు సూచించారు.ఈ టెలికంఫరెన్స్ లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, ఆర్డీవోలు, ఇరిగేషన్ సిఇ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్తు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ,సిపిఓ, డిఎల్పివోలు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజకు రానున్న ఎమ్మెల్యే

**సూర్య- నవీపేట్**



స్థానిక ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి శుక్రవారం మండలంలో గల హనుమాన్ ఫారం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడానికి ఉదయం 9 గంటలకు రానున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్ గురువారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ హాజరు కాగలరని కోరినారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. తెలంగాణలో బతుకమ్మను తమ ఇంటి ఆడపడుచు గా కొలుస్తారు.ప్రకృతిలో లభించే గుణక పువ్వు, తంగేడు పువ్వు, బంతి పువ్వులు తోపాటు దొరికే తీరక పూలతో బతుకమ్మలను చేసి, గౌరమ్మను గౌరవించి స్త్రీత్వం యొక్క స్వభావిక శక్తి , అందం మరియు దైవత్వానికి ప్రతీకగా కొలుస్తారు. తెలంగాణ జీవితం, ప్రకృతి, సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పండుగ బతుకమ్మ పండుగ. ఆటపాటలతో మహిళలు చిన్నారులు యువతులు బతుకమ్మలను ఆడుతారు. వర్షం పడుతున్న కూడా లెక్కచేయకుండా వర్షంలోనే బతుకమ్మలను మహిళలు ఆడుతూ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గ్రామాలలోని కాల్వలో మరి చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల..???

**సూర్య కామారెడ్డి టౌన్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం నేడు (శుక్రవారం) జీవో జారీ చేయనున్నట్లు సమాచారం. 27న కలెక్టర్లు అన్ని పార్టీలతో మీటింగ్ ఏర్పాటు చేసి రిజర్వేషన్లను వెల్లడించే అవకాశం ఉంది. ఆ వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేసి, 28న రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 29న స్థానిక ఎన్నికలకు, ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేస్తుందని, వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆశావాహులు....ఆశతో ఎదురుచూస్తున్నారని, నిపుణుల అంచనా !.

